

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


తెలంగాణ

# జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 02-03-2026 సంపుటి :02 సంచిక : 142 పేజీలు :04 వెల : 3.00


# మీ యుద్ధం పొరుగువారితో కాదు




## తెలివి తెచ్చుకోండి

## ఇరాన్‌కు యూఏఈ హెచ్చరిక

అబుదాబీ: అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు దాడి జరపడం, ఇందుకు ప్రతిగా ఇరాన్ వరుసగా రెండోరోజు కూడా ఇజ్రాయెల్ సహా అమెరికా మిత్రదేశాలపై దాడులు జరుపుతుండటంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖాజు) ఆగ్రహం వ్యక్తం చేసింది. పొరుగుదేశాలపై దాడులు ఎందుకు చేస్తున్నారని ఇరాన్‌ను నిలదీసింది. మీ యుద్ధం పొరుగుదేశాలతో కాదంటూ హెచ్చరికలు చేసింది.తొలుత ఇజ్రాయెల్ జరిపిన దాడులతో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా మిత్రదేశాలపై దాడులు చేసింది. ఆయా దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టింది. యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఒమన్, సౌదీ ఆరేబియాలపై దాడులు జరిపింది. దీనిపై యూఏఈ తొలిసారి ఘాటుగా స్పందించింది.


3 లో

# ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలి




హైదరాబాద్: ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారి క్షేమ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, అవసరమైతే వారికి తగిన సహాయ సహకారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. గల్ఫ్ ప్రాంతంలోని తెలుగు అసోసియేషన్లతో నిరంతరం సంప్రదింపులు జరపాలని అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 'ఇరాన్‌తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారు.. భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలి. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుంది. ఇరాన్ ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తుంది. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలి' అని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన

హైదరాబాద్, మార్చి 1: తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రేపు (సోమవారం) రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ (ణజజ) అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.


3 లో

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీగా చేరికలు

## పార్టీలోకి స్వాగతించిన ఉమ్మడి జిల్లాల ఇంచార్జి అశోక్ ముదిరాజ్





**తెలంగాణ జీవగడ్డ,వరంగల్ పచ్చిమ**

వరంగల్ పచ్చిమ నియోజకవర్గం ఖాజీపేట మండలంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ట్రై సిటీ అధ్యక్షుడు ఐనవోలు మల్లిఖార్జున శాస్త్రి ఆధ్వర్యంలో టీఆర్పీ పార్టీలోకి అధిక సంఖ్యలో చేరికలు జరిగాయి , ఈ కార్యక్రమానికి హాజరైన ఉమ్మడి జిల్లా ఇంచార్జి,ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ యొక్క కండువాలు కప్పి పార్టీ లోకి స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయన మ్మాట్లాడుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తునటువంటి కార్యక్రమాలు ప్రజల మనసులో ఉండిపోయేలా చేస్తున్నారని, అంతే కాకుండా ప్రజల కష్ట నష్టాలలో స్పందిస్తూ వెన్నంటే ఉండి



వారికి అన్ని రకాల న్యాయం జరిగేలా పోరాటం చేస్తున్నారని , ఎవరి ఎలాంటి కష్టం వచ్చిన మీ ముందు టీఆర్పీ పార్టీ ఉంటుందననే నమ్మకం ప్రజల్లో కలిగిందని ,అందుకే వివిధ పార్టీ ల నుండి 150 మంది కార్యకర్తలు బయటకి వచ్చి టీఆర్పీ పార్టీ మీద నమ్మకం తో టీఆర్పీ పార్టీ లో చేరుతున్నారని అన్నారు.రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో కచ్చితంగా టీఆర్పీ పార్టీ గెలుస్తుందని చూపడానికి ఇదొక నిదర్శనమని ఈ సందర్భంగా తెలియ జేశారు, పార్టీ లో చేరిన వారిలో అత్యధికంగా మహిళలు ఉన్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోషల్ మీడియా కన్వీనర్లు మార్తా శ్రీనివాస్, భద్రకాళి చారి, గ్రేటర్ వరంగల్ కార్యదర్శి మదారి రమేష్ బాబు,జిల్లా కార్యదర్శి రాయబారపు విజయ కుమార్ (చిన్న), గ్రేటర్ వరంగల్ సంయుక్త కార్యదర్శి బరి వెంకన్న,జిల్లా నాయకులు నాగవెల్లి రమేష్,భాస్కర్, సుంచు వినోద్,చిరంజీవి, సుంచు సంపత్, పుష్పమ్మ,రమ్య,పద్మజ, అడప రాణి,సంధ్య,శ్రావణి,సైదాబెగం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్


**నల్గొండ, మార్చి 01:**

దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ స్కూళ్లు పూర్తయితే.. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపు చూస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయని మండిపడ్డారు.హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు.మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణమేనని తెలిపారు. నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని అభివర్ణించారు. నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లాతోపాటు పోరాటాల ఖిల్లా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.



# ఖమేనీ మరణాంతరం మసీదుపై ఎర్రజెండా


ఇది దేనికి సంకేతం
ఇరాన్‌లో మతపరంగా ప్రాధ్యానం కలిగిన ఖుమ్ నగరంలోని జంకరాన్ మసీదుపై ఎరుపు జెండా ఎగురవేశారు. అమెరికా-ఇజ్రాయెల్ సైనిక చర్యలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతిచెందిన వార్త తెలియగానే ఈ మసీదుపై జెండా ఎగురవేసినట్టు పలు కథనాలు వెలువడుతున్నాయి.
టెహ్రాన్: ఇరాన్‌లో మతపరంగా ప్రాధ్యానం కలిగిన ఖుమ్ నగరంలోని జంకరాన్ మసీదుపై ఎరుపు జెండా ఎగురవేశారు. అమెరికా-ఇజ్రాయెల్ సైనిక చర్యలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతిచెందిన వార్త తెలియగానే ఈ మసీదుపై జెండా ఎగురవేసినట్టు పలు కథనాలు వెలువడుతున్నాయి.
న్యాయం, ప్రతీకారానికి సంకేతంగా ఈ జెండా ఎగురవేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఖమేని హత్యానంతరం మధ్యప్రాచ్యంలో ఆయన మద్దతుదారుల్లో ప్రతీకార ఆగ్రహం చెలరేగుతోందనడానికి ఇది నిదర్శనంగా చెబుతున్నారు.
కర్బలా యుద్ధం తరువాత క్రీ.శ.680లో ఇలా మసీదుపై జెండా ఎగురవేసినట్టు చరిత్ర చెబుతోంది. ఆ యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనుమడు ఇమామ్ హుస్సేన్ హతమయ్యాడని చెబుతారు. షియా సాంప్రదాయ ప్రకారం పగ తీర్చుకున్నాకే జెండా తొలగిస్తారు.




అమెరికా దాడుల్లో ఖమేనీ హతం
టెహ్రాన్‌పై శనివారం అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన గగనతల దాడుల్లో ఖమేనీ, ఆయన సైన్యంలోని కీలక వ్యక్తులు మృతి చెందారు. ఖమేనీ మృతిని ఇరాన్ అధికారిక మీడియా ధ్రువీకరించింది. ఖమేనీ మృతి వార్తతో భారత్ సహా పలు దేశాల్లో నిరసనలు, నివాళులు చోటుచేసుకున్నాయి. ప్రపంచ చరిత్రలోని అత్యంత దుర్మార్గుల్లో ఖమేనీ ఒకరని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు ఇరాన్ ప్రజలకు ఇంతకంటే మంచి అవకాశం రాదన్నారు. ఖమేనీ చనిపోయారనటానికి చాలా సంకేతాలు ఉన్నాయని, ప్రజలు తమ భవిష్యత్తు కోసం సైన్యంతో కలిసి ఖమేనీ పాలనకు ముగింపు పలకాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అన్నారు. కాగా, ఖమేనీ మరణాంతరం 66 ఏళ్ల షియా సీనియర్ మతాధికారి అయతుల్లా అరాఫీని తాత్కాలిక సుప్రీం నేతగా ఎంపిక చేసినట్టు ఇరాన్ మీడియా తెలిపింది. కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకునేంత వరకూ అరాఫీ తాత్కాలిక నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తారు.

# మీ యుద్ధం పొరుగువారితో కాదు

అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు దాడి జరపడం, ఇందుకు ప్రతిగా ఇరాన్ వరుసగా రెండోరోజు కూడా అమెరికా మిత్రదేశాలపై దాడులు జరుపుతుండటంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆగ్రహం వ్యక్తం చేసింది. పొరుగుదేశాలపై దాడులు ఎందుకు చేస్తున్నారని ఇరాన్‌ను నిలదీసింది.మీ యుద్ధం పొరుగువారితో కాదు, అబుదాబీ: అమెరికా మద్దతుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు దాడి జరపడం, ఇందుకు ప్రతిగా ఇరాన్ వరుసగా రెండోరోజు కూడా ఇజ్రాయెల్ సహా అమెరికా మిత్రదేశాలపై దాడులు జరుపుతుండటంపై యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఖాజు) ఆగ్రహం వ్యక్తం చేసింది. పొరుగుదేశాలపై దాడులు ఎందుకు చేస్తున్నారని ఇరాన్‌ను నిలదీసింది. మీ యుద్ధం పొరుగుదేశాలతో కాదంటూ హెచ్చరికలు చేసింది.తొలుత ఇజ్రాయెల్ జరిపిన దాడులతో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా మిత్రదేశాలపై దాడులు చేసింది. ఆయా దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఈ దాడులు చేపట్టింది. యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్, ఒమన్, సౌదీ అరేబియాలపై దాడులు జరిపింది. దీనిపై యూఏఈ తొలిసారి ఘాటుగా స్పందించింది.'గల్ఫ్ దేశాలపై ఇరాన్ దురాక్రమణ ఒక తప్పుడు లెక్క. ఈ చర్య ఇరాన్‌ను ఒంటరిని చేస్తుంది. యూఏఈ వంటి పొరుగుదేశాలు యుద్ధంలో లేవు. తెలివిగా వ్యవహరించాలి' అని యూఏఈ అధ్యక్షుడి దౌత్య సలహాదారు అన్వర్ గార్గాష్ అన్నారు.అరబ్ దేశాలపై దాడెందుకు?అమెరికా-ఇజ్రాయెల్ శనివారం ఉదయం టెహ్రాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ, పలువురు ఉన్నత సైనికాధికారులు మృతిచెందారు. దాడులు మొదలైన కొద్దిసేపటికే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్



ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. బహ్రెయిన్, కువైట్, ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడింది. దుబాయ్‌లో రెండోరోజైన ఆదివారంనాడు కూడా పేలుళ్లు వినిపించాయి. దుబాయ్ విమానాశ్రయం సమీపంలో దాడి జరగడంతో విమాన సర్వీసులను నిలిపివేశారు. దుబాయ్‌లో ల్యాండ్ ఐలాండ్ పామ్, లగ్జరీ హోటల్ బుర్జ్ అల్ అరబ్ వద్ద పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఇరాన్ వాయిసేన పెర్షియన్ గల్ఫ్‌దేశాలు, ఇరాక్ కుర్దిస్తాన్‌లోని అమెరికా స్థావరాలపై బాంబు దాడులు జరిపింది.

# తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన

హైదరాబాద్, మార్చి 1:
తెలంగాణ కాంగ్రెస్‌లో (ఎవక్ష్మీఖుఅష్ఠ్రఖుఖు జశిఅష్ఠ్రతీవం) నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రేపు (సోమవారం) రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ (ణజజ) అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.కీలక





చర్చలు..రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది.మాజీ మావోయిస్ట్ నేతలతో భేటీ..రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది.వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.


# మోదీజీ రక్షించండి



దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో చిక్కుకున్న తాను సురక్షితంగా ఇండియాకు చేరుకునేలా సాయం అందించాలని హీరోయిన్ సోనల్ చౌహాన్ ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఇరాన్‌పై యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్, బహ్రెయిన్, ఖతర్, యూఏఈలో ఉన్న భారత ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. ఇండియాకు తిరిగెళ్లే మార్గం కోసం ఎదురు చూస్తున్నారు. హీరోయిన్ సోనల్ చౌహాన్ ప్రస్తుతం దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమె సోషల్ మీడియా వేదికగా తనను ఇండియాకు తీసుకెళ్లాలని దేశ ప్రధాని మోదీని కోరారు.'గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోదీగారు.. ప్రస్తుతం నెలకొన్న సంక్షోభం వల్ల నేను దుబాయ్‌లో చిక్కుకున్నాను. విమానాల రాకపోకలు ఆగిపోయాయి. ఇండియాకు ఎలా చేరుకోవాలో తెలియడం లేదు. నేను సురక్షితంగా ఇంటికి చేరేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను' అంటూ చేతులు జోడించి నమస్కరిస్తున్న ఎమోజీని జత చేసింది. మంచు విష్ణు, క్రీడాకారిణి పీవీ సింధు కూడా అక్కడే ఉన్నట్లు సమాచారం. 'రెయిన్' చిత్రంతో తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టారు సోనల్. తదుపరి 'లెజెండ్', 'పండగ చేస్కో', 'షేర్' 'సైజ్ జీరో', 'డిక్టేటర్', 'ఎఫ్3', 'ద ఘోస్ట్' చిత్రాల్లో నటించారు. 'ఆదిపురుష్' చిత్రంతో మండోదరిగా ఆమె నటించారు.భారీ శబ్దాలు భయాందోళనకు గురి చేశాయి: మంచు విష్ణుమంచు విష్ణు తన కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్‌లో ఉన్న సమయంలో ఆకాశంలో క్షిపణులు దూసుకెళ్లడం, వాటిని గాలిలోనే అడ్డుకుంటున్న భారీ శబ్దాలు వారిని భయాందోళనకు గురిచేశాయి. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్విట్టర్(ఎక్స్) వేదికగా ఆయన ట్వీట్ పెట్టారు. దుబాయ్ గగనతలంలో క్షిపణులు కనిపిస్తున్న వీడియోను షేర్ చేస్తూ విష్ణు తన అనుభవాలను గురించి తెలిపారు.




# అబ్బే.. ఇంకా డాన్ లీ మీద ఆశ చావలేదు!



టాలీవుడ్ తో పాటు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ మొత్తం ఎదురుచూస్తున్న సినిమాల్లో 'స్పిరిట్' ఒకటి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌హీరోగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మొదలైనప్పటి నుంచి కొరియన్ నటుడు డాన్ లీనే విలన్ అని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతూ వచ్చింది. ప్రభాస్ - డాన్ లీ మధ్య జరిగే యుద్ధాన్ని ఏఐ ద్వారా క్రియేట్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఖచ్చితంగా డాన్ లీ 'స్పిరిట్' లో భాగం అవుతారని అందరూ ఎంతో ఆశగా ఎదురుచూశారు. అయితే ఆ ఆశల మీద వంగా నీళ్లు చల్లారు. 'స్పిరిట్' లో డాన్ లీ విలన్ కాదని తేల్చి చెప్పారు. ఇటీవలే 'స్పిరిట్' లో విలన్ గా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.అసలు 'స్పిరిట్' మొదలు కానప్పటి నుంచి డాన్ లీ పేరు సోషల్ మీడియాను షేక్ చేస్తూ వచ్చింది. ఒక కొరియన్ నటుడిని తెలుగు ప్రేక్షకులు ఈ రేంజ్ లో అభిమానిస్తారు అన్న విషయం కూడా డాన్ లీని చూశాకే అర్థమైంది. ప్రభాస్ సినిమాలో నటిస్తున్నాడు అనే ఒక్క వార్తతో తెలుగునాట అతని పేరు మారుమ్రోగిపోయింది. కానీ , చివరకు అది నిజం కాకుండా పోయింది. అయినా అభిమానుల్లో మాత్రం ఇంకా ఆశ చావలేదు. వంగా ఎలాగైనా డాన్ లీని తీసుకొస్తారని అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు.